కర్నూలు I నంద్యాల
వార్త
11 అక్టోబర్ , 2023 బుధవారం పేజీలు 4

# కేసులకు టిడిపి ఎప్పుడు భయపడం: బుడ్డా రాజశేఖర్‌రెడ్డి



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్10, ప్రభాతవార్త**

వైఎస్ఆర్‌సిపి కక్షా సాదింపు చర్యలకు టిడిపి ఎప్పుడు భయపడదని శ్రీశైలం నియేజకవర్గం మాజి ఎమ్మేల్యే బుడ్డారాజాశేఖర్‌రెడ్డి వ్యాఖ్యనించారు. ముందుగా ఆయన చంద్రబాబు నాయుడును అక్రమ కేసులు నుంచి విముక్తి కలగాలని, ఆయన ఆరోగ్యండా ఉండాలని కాంక్షిస్తూ శ్రీశైలంభ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామివార్లను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి శ్రీశైలంలో ఇంటిటింకి తెలుగుదేశం కార్యక్రమంలో మహనాడు సాక్షిగా ప్రకటించిన మిని మ్యానిఫెస్టోలోని ఆరు పధకాలను వివరిస్తూ నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు గల కారణాలను కూడా ప్రజలకు వివరించారు. తదపరి శ్రీశైలంలో విలేఖర్ల సమావేశంలో మాట్లడారు. కెసులకు, జైళ్లకు టిడిపి నాయకులుగాని, కార్యకర్తలుగాని భయ పడరని పునరుధఘాంటించారు. వైఎస్ ఆర్‌సిపి ప్రభుత్వం దుర్మార్గంగా పాలన చేయడం జరుగుతుందని చెప్పారు. ఈక్రమం లోనే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం జరిగిందని అన్నారు. త్వరలోనే చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటికి రావడం జరుగుతుందని చెప్పారు. ఈ రాష్ట్రానికి చంద్రబాబునాయుడు కావాలని ప్రజలు కోరుకోవడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా శ్రీశైలం నియేజకవర్గ ప్రజలకు ఏమ్మేల్యగా ఉంటూ మాట ఇచ్చితప్పినవు కాబట్టి యువగళం పాదయాత్రలో లోకేష్ బాబు నిన్ను చీటర్ అని అన్నాడు అని చెప్పారు. నియేజకవర్గంలో ప్రతిపక్ష పార్టిలను ప్రజలను భయపిచ్చడం జరుగుతుందని తప్పుడు కేసులు పెట్టడం జరుగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వ రావడం ఖాయం అని అన్నారు. ఈక్రమంలోనే వైఎస్ఆర్‌సిపిలో కొంత మందికి బుద్ది చెప్పె కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం మండలం టిడిపి నాయకులు శ్రీనివాసరెడ్డి, జుల్యానాయక్, సుబ్బారెడ్డి, ఉమామహెశ్వరావు, తదితరులు పాల్గోన్నారు.

## సమయ పాలన పాటించని..
# పశువైద్య సిబ్బంది ..!

- 10గంటలు దాటినా తెరుచుకోని కార్యాలయం
- మందుల పంపిణీలో కూడా నిర్లక్ష్యమే అంటున్న రైతులు

**కొలిమిగుండ్ల, అక్టోబరు 10, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో పశువైద్య సిబ్బంది సమయ పాలన పాటించడంలేదు. రైతుల అవసరాలు, పశువుల ఆరోగ్యాన్ని రక్షించాల్సిన అత్యంత కీలకమైన పశువైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. మంగళవారం 9గంటలకు తెరుచుకోవాల్సిన పశువైద్యశాల 10గంటలు దాటినా తాళం తీయక పోవడంతో వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు వెనుదిరిగి వెళ్లి పోయారు. మరికొంత మంది రైతులు పశువైద్య సిబ్బంది కోసం అక్కడే చెట్టు కింద కూర్చుని వేచిచూశారు. వాస్తవానికి పశువైద్యశాల సమయం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వుంటుంది. చికిత్స కోసం పశువులను తీసుకవచ్చే రైతులు ఎండలకు ఇబ్బందులు కలగకుండా ఉదయం 9గంటలకే పశువైద్యశాలలో చికిత్సలు అందించాలన్నది ఆ పని వేలళ ఉద్దేశ్యం. అయితే పశ్యువైద్య సిబ్బంది ఉదయమే ఆలస్యంగా రావడం గమనార్హం. మరోవైపు స్థానిక పశువైద్యశాలలో పాడి పశువుల రైతులకు సరైన మందులు కూడా ఇవ్వడం లేదని వాపోతున్నారు. పశువులకు ఏమందులు కావాలన్నా బయట



కొనాల్సిన పరిస్థితులే వున్నాయని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా గొర్రెల కాపర్లకు మందులు కావాలంటే వేలాది రూపాయలు వెచ్చించి బయట మందుల షాపుల్లో కొనుగోళు చేయాల్సిన పరిస్థితులు వున్నాయని వారు వాపోతున్నారు. ప్రభుత్వం పశు వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాపమని చెబుతున్నాప కనీసం మందులు దొరకని పరిస్థితి వుండడం గమనార్హం. ప్రభుత్వ వైఫల్యమా ..? లేక పశు వైద్యాధికారుల అలసత్వమా ..? అన్న విషయం తెలియడం లేదు. కాగా ఉన్నతాధికారులు సమయ పాలన పాటించాలని ఓవైపు తరచూ ఆదేశాలు జారీ చేస్తున్నా కింది స్థాయి సిబ్బంది మాత్రం మార్పు రావడంలేదన్న విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని పశువైద్యాన్ని గాడిలో పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యుత్ వినియోగదారునికి.. జేబులు చిల్లు..!

- 30 రోజులకు రీడింగ్ తీయాల్సింది
  35 రోజులకు రీడింగ్
- అలస్యంతో వినియోగదారుడి జేబులుకు చీల్లు



నంద్యాల జిల్లాలో వినియోగదారుడి జేబులకు విద్యుత్‌శాఖ అధికభారం మోపి అష్టకష్టాలుపాలు చేస్తు ట్రూప్అఫ్ చార్జీల పేరుతో 2019 నుంచి అధికభారం వేస్తు వినయోగదారుడి జేబులకు ఆర్థికంగా నష్టం కలుగచేస్తున్న విద్యుత్ శాఖపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.

నేడు ప్రతి వ్యక్తికి నిత్యావసరంగా విద్యుత్ అవసరం అవుతుంది. విద్యుత్ నియంత్రణ బోర్డు ఇష్టారాజ్యంగా చార్జీలు పెంచడం ట్రూ అఫ్ చార్జీలతో అధికభారం మోపడం అదియుకాక 30 రోజులకు తీయాల్సిన విద్యుత్ బిల్లు, 35 నుంచి 45 రోజులకు బిల్లు తీయ్యడం స్లాబ్‌రేటు అమాంతరంగా పెరిగి వినియోగదారుల జేబులకు అధికభారం పెడుతూ కరెంటు బిల్లులు కట్టలేని స్థితిలో ఉండడం విశేషం. విద్యుత్ అధికారులకు ఒకరకంగాను, ప్రజా ప్రతినిధులకు మరోరకంగా, సామాన్య ప్రజలకు ఇంకోరకంగా బిల్లులు తీయడం, రీడింగ్‌లు బట్టి స్లాబ్ రేట్లు మారిపోవడం జరుగుతుంది. సామాన్య ప్రజలకు గానీ మరేవరికైనా గానీ విద్యుత్‌శాఖ ఉద్యోగులు 30 రోజలుకు బిల్లు తీయ్యాలి. కానీ వారేవరు రారు. 35 నుంచి 45 రోజులు బిల్లులు కొట్టి రీడింగ్ తీస్తున్నారు. దీంతో స్లాబ్‌రేటు పెరిగిపోతంది. వంద యూనిట్ల స్లాబ్ వరకు యూనిట్ రూ.3.60పైసలు. నాలుగు రోజులు అలస్యం చేయడం వల్ల 8 యూనిట్స్‌తో 108 యూనిట్లు వస్తుంది. అప్పుడు 101 యూనిట్ దాటితే యూనిట్ ధర రూ.6.90లు ఇప్పుడు వినియోగదారులు యూనిట్‌కు రూ.6.90 ప్రకారం లెక్కకట్టాలి. అప్పుడు 101 యూనిట్లకు రూ.690 వస్తుంది. అయితే 100 యూనిట్ల లోపు రీడింగ్ చూపితే కేవలం రూ.360లతో పోతుంది. అయితే ఇక్కడ అదనంగా రూ.330లు చెల్లించాల్సి వస్తోంది. ఇది అందరికి జరుగుతున్న తంతే ఉన్నతాధికారుల




అదేశాల మేరకు బిల్లు ఇలా అలస్యంగా తీయడం వల్ల అదనంగా డుబ్బలు వినియోగదారులు చెల్లించాల్సి వసో ్తందని ప్రతిఒక్కరు ఫిర్యాదు చేస్తున్నారు. ఈమోసం ప్రతినెల జరుగుతుంది. అయినా ప్రజలు నోరుమూసుకొని బిల్లులు కట్టడం సమంజసం కాదని దీనిని ఎదుర్కొవడానికి ప్రజలు, వినయోగదారులు, సామాజిక కార్యకర్తలు దీన్ని ఖండిచి ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## దసరా మహోత్సవాలకు.. ముఖ్యమంత్రికి అహ్వానం



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్10, ప్రభాతవార్త**

శ్రీగిరిక్షేత్రంలో అక్టోబర్ 15 నుండి 24 వ తేది వరకు దసరా మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున ్న నేపధ్యాంలో మంగళవారంనాడు విజయవాడలో ముఖ్యమంత్రి వైఎస్. జగన ్మోహన్‌రెడ్డి క్యాంపు కార్యలయంలో డిప్యూటి సిఎం, దేవదాయశాఖ మంత్రి కోట్టు సత్య నారాయణ, శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మేల్యే శిల్పాచక్రపాణిరెడ్డి, ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రవపాణిరెడ్డి, దేవదాయశాఖ స్పెషల్ సిఎస్ కరికాల్‌వలవన ,దేవదాయశాఖ కమీషనర్ సత్యనారాయణ, శ్రీశైలందేవస్థానం కార్యనిర్వ హణాదికారి డి.పెద్దిరాజు సంయుక్తంగా కలసి ఉత్సా వాలకు ఆహ్వానించడం జరిగింది.. ముఖ్యమంత్రికి అర్చకస్వాములు వేద అశీర్వచ నంతో శేషవస్త్రాలు, ప్రసాదాలు, శ్రీస్వామి అమ్మవార్ల చిత్రపటంను అందజేయడం జరిగింది.

# నల్లమలలో వన్యప్రాణులపై.. తుపాకుల మోత..!?



: ఆత్మకూరు అటవీ డివిజన్‌లో నిద్రపోతున్న అటవీశాఖ
: గత మూడు రోజుల క్రితం డివిజన్‌లో తుపాకులతో వేట..!
: ఒక వైపు వన్యప్రాని వారోత్సవాలు.. మరోవైపు స్మగ్లరుల వేట..!
: పర్శేంటేజ్‌లపై ఉన్న ప్రేమ వన్యప్రాణులపై ఎందుకు లేదు
: అధికారుల నిర్లక్ష్యంతో వేటగాళ్ల చేతులో బలవుతున్న వన్యప్రాణులు
: ఎన్ఎస్‌టిఆర్ చీఫ్ కన్సలేటర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారు



వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలో అటవీశాఖ అధికారులు గత ఆరు రోజుల నుంచి వన్యప్రాని వారోత్సవ కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాలలో ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. మరో వైపు వేటగాళ్లు అటవీలోకి అనుమతులు లేకుండా ప్రవేశించి నాటుతుపాకులతో వన్యప్రానులపై మోతమోగిస్తున్నారు. డివిజన్‌లో నిద్రపోతున్న అటవీశాఖ అదికారులు మత్తు వీడాలంటూ వన్యప్రాని ప్రేమికులు వాపోతున్నారు. గత మూడు రోజుల క్రితం ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలోని వెలుగోడు రేంజ్‌లో మూడు దుప్పి పిల్లలను నాటు తుపాకులతో తీసుకెళ్తూండగా గుర్తించిన అటవీశాఖ అధికారులు బయటకి పోకకుండా రహస్యంగా దాచి పెట్టాల్సిన పరిస్థితి అటవీశాఖలో నెలకొంది. ప్రస్తుతం డివిజన్ పరిధిలో కొందరు రేంజర్‌ల పనితీరు పర్యవేక్షణ లోపించడంతోనే స్మగ్లరులు నాటు తుపాకులతో వేటగాళ్లు ఎద్దెచ్చగా వేట కొనసాగిస్తున్నట్లు వన్యప్రాని ప్రేమికులు చర్చించుకుంటున్నారు. అటవీశాఖలో జరిగే అభివృద్ధి పనులపై ఉన్న పర్శేంటేజ్‌ల ప్రేమ వన్య ప్రానులపై ఎందుకు లేదని వాపోతున్నారు. డివిజన్ పరిధిలో ప్రతి రేంజ్‌లో గ్రామీణ ప్రాంతాలలో సాయంకాలం అయిందంటే వన్యప్రాని ప్రచార యాత్రతో గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించడంతో గుట్టుచప్పుడు కాకుండా స్మగ్లరులు వేటగాళ్లు వన్యప్రానులను బలితీసుకుంటునే ఉన్నారు.







**ఆత్మకూరు అక్టోబర్10, ప్రభాతవార్త:**

గత మూడు రోజుల క్రితం మీడియాకు బయటకు పోక్కకుండా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అటవీశాఖ అధికారులు లోలోపలనే గుమ్మికుడుతున్నారు. రహాస్యంగా దాచిపెట్టాల్సిన ప్రమయం ఏముంది. అటవీశాఖలో బేస్ క్యాంపులు ప్రొటెక్షన్ వాచ్చర్లు విది నిర్వ హాణలో ఉన్నప్పటికి నాటుతు పాకులతో వన్యప్రానులను వేటాడేం దుకు ఎలా అటవీలోకి ప్రవేశిస్తున్నా రని చర్చ వన్యప్రాని ప్రేమికులో ఉపందుకుంది. పర్శెం టేజ్‌లపై ఇష్టపడే రేంజర్లు వన్యప్రానుల సంర క్షణ గాలిలో దీపంలా మారిం దని చెప్పవచ్చు. స్పందించరు.. సమా చారం ఇవ్వ రు... అటవీశాఖలో జరిగే సమస్యలపై ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజలకు అధికారులకు వారధిగా పనిచేసే పోర్ట్‌ఎస్టేట్ రంగానికి సమాచారం ఇవ్వకుండా తప్పుడు సమాచారం ఇస్తూ అధిక ారులు తప్పుదోవ పటిస్తున్న తీరుపై వన్యప్రాని ప్రేమికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 24 గంటలు విదులో ఉండాల్సిన అటవీశాఖ అధికారులకు ప్రభుత్వం అందించిన చరవాణిలకు ప్రజలు సమాచారం ఇవ్వాలని ప్రయత్నిస్తే అధికారుల నుంచి ఎలాంటి స్పందన ఉండదు. గత మూడు రోజుల క్రితం వెలుగోడు రేంజ్‌లో జరిగిన నాటుతుపాకుల సమాచారంపై సంబందించిన రేంజ్ అధికారికి సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించగా ఎన్నిసార్లు పోన్ చేసిన సార్ స్పందించలేక పోయారు. ఇప్పటికైన అటవీ సంరక్షణ చేస్తూ వన్యప్రానులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉన్నప్పటికి అటవీశాఖ అధికారులే తప్పుదోవ పట్టించే విదంగా ప్రవరిస్తున్న అటవీశాఖ ఉద్యోగులపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూద్దాం.

## "ఖానా-ఖజానా"కు విశేష స్పందన

- నగర పాలక కమిషనరు



**కర్నూలు మున్సిపల్, అక్టోబరు 10, ప్రభాతవార్త:**

నగరంలోని బిర్లాగేట్ ఫ్లైఓవర్ బ్రిడ్జికింద ఏర్పాటు చేసిన "ఖానా-ఖజానా" నందు ఈనెల 5,6,7 తేదిల్లో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్‌కు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందని కమిషనరు ఏ భార్గవ్‌తేజ పేర్కొన్నారు. అందుకు గాను నగర ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిరుపయోగ ప్రదేశాన్ని రూ.1.83 కోట్లతో అభివృది ్ధచేసి ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పామన్నారు. మహానగరాలకే పరిమితమైన ఈట్-స్ట్రీట్‌ను కర్నూలు నగరంలో ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమన్నారు. అనేక ఉట్టిపడే కార్యక్రమాలతో ఫుడ్‌ఫెస్టివల్‌ను నిర్వహించామని, దాదాపు 10 వేల మందికి పైగా ప్రజలు తిలకించారని కమిషనరు వెల్లడించారు. ఈట్-స్ట్రీట్ వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎందరికో ఉపాధి కూడ లభిస్తుందన్నారు. నగర ప్రజలకు సరికొత్త అనుభూతులను అందించాలన్నదే తమ లక్ష్యమన్నారు. ప్రజల సహకారంతో మరిన్ని వినూత్న కార్య క్రమాలను చేపడతామని, నగర పాలక సంస్థకు ప్రజల సహకారం కూడ ఎప్పటికి ఇలాగే కొనసాగించాలని కమిషనరు భార్గవ్ తేజ కోరారు.

# రేషన్ పంపిణికి సర్వర్ సమస్య..!

- ముందుకు సాగని రేషన్ సరుకుల పంపిణి
-నంద్యాల జిల్లాలో పలు ఎస్సీ కాలనీ ప్రజలకు అందని రేషన్

**నంద్యాల, అక్టోబరు 10, ప్రభాతవార్త:**

గత కొన్ని రోజులుగా రేషన్ పంపిణి వ్యవస్థ అస్తవ్యస్థ్యంగా మారింది. సర్వర్ సమస్య అంటూ సగం మందికి కూడ సరుకులు అందించడం లేదు పౌరసర ఫరాశాఖలో సర్వర్‌లు మోరాయిస్తున్నాయని అపరేటర్లు పేర్కొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,48,06,849 రేషన్‌కార్డుదారులు ఉన్నారు. ఈనెల ఇప్పటి వరకు 51,88,841 మంది కార్డుదారులకు మాత్రమే రేషన్ సరుకులు, ఎండియు పంపిణి చేశారు. ఇంకా 96 లక్షల మందికి పైగా పంపిణి చేయాల్సి ఉంది. సర్వర్‌ల సమస్యతో ఈపాస్ యంత్రాలు పనిచేయకపోవడంతో లబ్దిదారుల నుంచి వేలుముద్రలు తీసుకోవడానికి అనేక పాట్లు పడాల్సి వస్తోంది. గత వారం రోజులుగా ఈయంత్రాలు పనిచేయకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. వేలిముద్రలు తీసుకొని సరుకులు ఇవ్వడానికి గంటల తరబడి నిలబడుతున్నారని కార్డుదారులు వాపోతున్నారు. నంద్యాల మండలంలోని పలు ఎస్సీ కాలనీల్లో లబ్దిదారులకు గత మూడు నెలలుగా రేషన్ అందడం లేదని కార్డుదారులు వాపోతున్నారు. మండలంలోని అయ్యలూరు, మిటా ్నల, చాబోలు, సాంబవరం, చాపిరేవుల, కానాల గ్రామాల్లోని ఎస్సీలబ్దిదారుల నుంచి రేషన్‌కార్డు తీసుకొని వేలిముద్ర వేయించుకొని బియ్యం వేయడం లేదన్న అరోపణలు బాధితుల నుంచి వస్తున్నాయి. గ్రామాల్లోని సచివాలయ సిబ్బందికి తెలిపినా పట్టించుకునే వారు లేరని అరోపిస్తున్నారు. జిల్లా జాయింట్ కలెక్టరు తగిన చర్యలు తీసుకొని బాధితులకు బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## రైల్వేగేట్లపై బ్రిడ్జిల నిర్మాణానికి సహకరించండి

: సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం

**కర్నూలు, అక్టోబరు 10, ప్రభాతవార్త :**

జిల్లాలో రైల్వేగేట్ల పై రోడ్డు ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వ అధికారులకు తగిన విధంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలో రైలు ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ భారత్ మాల ప్రాజెక్టు క్రింద (కేంద్ర ప్రభుత్వ రోడ్డు ట్రాన్స్పోర్ట్ మంత్రిత్వ శాఖ) మరియు రైల్వే శాఖ కి చెందిన గతి శక్తి ప్రాజెక్టులు సంయుక్తంగా జిల్లాలోని తొమ్మిది రైల్వే లెవెల్ క్రాసింగ్ ల పైన రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణాలకు 100 శాతం నిధులు సంయుక్తంగా భరిస్తుందన్నారు. జిల్లాలోని తొమ్మిది రైల్వే లెవెల్ క్రాసింగ్ ల దగ్గర బ్రిడ్జిల నిర్మాణానికి జిల్లా యంత్రాంగం అన్ని విధాల సహకరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులు, నిర్మాణాలు ఏవి కూడ నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని నష్టపోవాల్సి వస్తే వారి నుండి నష్టపరిహారం పొందే విధంగా చర్యలు ఉండాలని, అవసరమైన ప్రాంతంలో రీ లోకేషన్ మరియు రిహాబిలిటేషన్ కు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంకా జరగవలసిన సంయుక్త (రాష్ట్ర ప్రభుత్వం తరఫున మరియు రైల్వే శాఖ) సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అందరూ సహకరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సమావేశానికి ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు, పంచాయతీరాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వర రావు, ట్రాన్స్కో ఎస్ఈ ఉమాపతి సంబంధిత శాఖల ఇంజనీర్లు, రైల్వే ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.



## 29వ రోజుకు చేరుకున్న.. తెదేపా రిలేనిరాహార దీక్షలు



**ఆదోని, అక్టోబరు 10, ప్రభాతవార్త :**

టిడిపి నియోజకవర్గ ఇంచార్ ్జ, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆద్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా పట్టణంలో స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం 29వ రోజుకు చేరుకున్నాయి. బాబు కోసం మేము సైతం అంటూ క్లస్టర్ సభ్యులు దీక్షల్లో కూర్చున్నారు. వీరికి తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు, నాయకులు, కార్యకర్తలు మద్దతు నిలిచి సంఘీభావం తెలిపారు. ఈ దీక్షల్లో క్లస్టర్ సభ్యులు హనవాలు మాభాష, పెద్ద హరివాణం బసవరాజు, దొడ్డనగేరి వీరేంద్ర, సలకలకొండ ప్రతాప్‌రెడ్డి, 41వ వార్డు అంజి, 32వ వార్డు రవి, 7వ వార్డు సైదుల్లా, 17వ వార్డు లక్ష్మీనారాయణ, 27వ వార్డు సజ్జత్, 25వ వార్డు ఈరన్నలు కూర్చున్నారు. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ చంద్రబాబును కక్ష ్యపూరితంగానే అరెస్టు చేశారని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియంత పాలనకు చరమగీతం పాడాలి

**నందవరం, అక్టోబరు 10, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై కక్షపూరితంగా పెట్టిన కేసులకు ఫలితంగా త్వరలో వైకాపా నాయకులు పర్యవసానం అనుభవిస్తారని రాష్ట్ర బిసిసెల్ ఉపాధ్యక్షుడు ఈరన్నగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ కాసింవలి, మండల కన్వీనర్ చిన్నరాముడు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాగులదిన్నె వంతెన సమీపంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టుపై మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్రెడ్డి ఆదేశాల మేరకు తుంగభద్ర నదిలో జలదీక్ష చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా నియంత పాలనకు త్వరలో చరమగీతం పాడాలని సైకో పోవాలి, సైకిల్ రావాలని నినాదాలు చేస్తు వైకాపా ప్రభుత్వాన్ని విమర్శించారు. 2024 ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో నందవరం టిడిపి నాయకులు గురరాజరావు దేశాయ్, రాయచోటి రామకృష్ణారెడ్డి, జోహరాపురం పెద్ద తిప్పరెడ్డి, పూలచింత షరీఫ్, నాగులదిన్నె జబ్బర్, మంగలి ఉరుకుందు, అనిఫ్, కైరవాడి వీరేష్, పెద్దకొత్తిలి అదిశేషు, మిట్టసోమాపురం వీరేష్, సోమగుడూరు చాకలి చంద్ర, కనకవీడు డబ్బా ఈరన్న, ముగతి బాలరాజు, తులసి రామ్, కొండారెడ్డి శివా, ఈరన్న, జగదీష్, తదితర టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్స్టేషన్ వద్ద రైతుల అందోళన

**నందవరం, అక్టోబరు 10, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నందవరంలో రైతులకు విద్యుత్కోతలు అపి విద్యుత్ సరఫరాను సక్రమంగా ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విద్యుత్ సబ్స్టేషన్ను రైతులు ముట్టడించి విద్యుత్ కోతల వల్ల పంటలు ఎండిపోతున్నాయని ఏఈ రవీంద్ర ఏదుట అవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ 9 గంటలు అందజేస్తున్నామని ప్రభుత్వం చెబుతుంటే అధికారులు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. విద్యుత్ రాత్రి సమయంలో సరఫరాచేయడంతో రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. వర్షాలు లేక తమ పంటలు ఎండతీవ్రతకు ఎండిపోతుంటే మరో పక్క బోరుబావి దగ్గర విద్యుత్కోతల వల్ల పంటల పరిస్తితి ఏమిటని ప్రశ్నించారు. మూలిగేనక్కమీద తాటికాయపడ్డట్టు రైతుల పరిస్థితి విద్యుత్ కోతల వల్ల తమ జీవితాలు ఎడారులు అవుతున్నాయన్నారు. వెంటనే అధికారులు నాణ్యమైన విద్యుత్ను సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతులు చంద్రప్ప, బసవరాజు, మళ్ళప్ప, నరసింహులు పాల్గొన్నారు.

## శనగల బసవన్న స్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్10, ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌబాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు,వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్దజలంతో అభిషేకం నిర్వహించారు.తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## బిసిలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**హొళగుంద, అక్టోబరు 10, ప్రభాతవార్త :** బిసిలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి అమానుల్లా అన్నారు. ఈ నెల 9న కాంగ్రెస్ కమిటీ సభ్యులు సిడబ్ల్యుసి సభ్యులు, రాహుల్గాంధీ బిసిల కులగణన గురించి చర్చించి ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడంతో అమానుల్లా,బిసి కులాల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాలుగు రాష్ట్రాల్లో అధికారంలో ఉందని వారిలో ముగ్గురు బిసి వర్గానికి చెందిన వారు ముఖ్యమంత్రులుగా ఉన్నారన్నారు. అదే బిజెపి ప్రభుత్వం 9 రాష్ట్రాల్లో అధికారంలో ఉంటే కేవలం ఒకే ఒక ముఖ్యమంత్రి బిసి వర్గానికి చెందిన వారు ఉండడం చాలా భాదాకరమన్నారు. బిజెపి ప్రభుత్వం బిసి,ఎస్సి,ఎస్టి,మైనార్టీలను ఓటు కోసం ఉపయోగించుకుని ఆ తర్వాత పట్టించుకోవడం లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో బిసిలు బిజెపి ప్రభుత్వానికి ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. ఇక ఏపిలో ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వచ్చిందన్నారు. 2024ఎన్నికల్లో ప్రతిఒక్కరు కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఖలీల్,బంద్రాలు తిమ్మప్ప,సిద్ద లింగ, హనుమాన్,రాజు,సయ్యద్,మతిన్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టేకల్లులో గడ్డివాము దగ్ధం:- రూ.40వేలు నష్టం

**ఆస్పరి, అక్టోబరు 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అట్టేకల్ గ్రామంలో రైతు పర్శన్నకు చెందిన గడ్డివాము దగ్ధమైనట్లు భాదితుడు తెలిపారు. ఈ సందర్బంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు సక్రమంగా లేని సమయంలో తాము బ్రతకాలంటేనే ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. పశువుల కోసం రెండు ట్రాక్టర్ల పశుగ్రాసం కొనుగోలు చేసి పశువులను కాపాడుకుంటున్నామన్నారు. ఈ సమయంలో తమకు చెందిన గడ్డివాము ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతై దగ్ధమైందన్నారు. దీంతో రూ. 40వేలు ఆస్తినష్టం జరిగినట్లు భాదితుడు తెలిపాడు. అలాగే మూగజీవాలకు మేత లేక ఇబ్బందులు పడుతున్నామని తమను అధికారులు ఆదుకోవాలని భాదిత రైతు వాపోయాడు. పత్తికొండ నుండి ఫైర్ఇంజన్ వచ్చి మంటలు అదుపుచేసేలోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది.**రైతును ఆదుకోవాలి :-** గడ్డివాము దగ్ధమై పశుగ్రాసం కోల్పోయిన రైతు పర్శన్నను ప్రభుత్వం ఆదుకోవా లని సర్పంచ్ లతాశ్రీ,మాజీ ఎంపిటిసి శివకుమార్లు కోరారు. మంగళవారం వారు మాట్లాడుతూ రైతు పర్శన్నకు చెందిన గడ్డివాము ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైందని దీంతో పశువులకు పశుగ్రాసం లేక ఇబ్బ ందులు పడుతున్నారన్నారు. వర్షాలు లేని కరువు కాలంలో గడ్డివాము దగ్ధం కావడంతో ఆ రైతు ఇబ్బం దులకు గురవుతున్నాడని కావున ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి భాదిత రైతును ఆదుకోవాలని కోరారు.

## అనుమతులులేకుండా బోట్లు కృష్ణానదిలో నడుపుతున్న వారిపై కేసు నమోదు - ఎస్ఐ నాగార్జున

**పగిడ్యాల, అక్టోబరు 10, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమతులులేకుండా బోట్లు నడిపేవారిపై చట్టప్రకారం చర్యలు తప్పవనిముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున హెచ్చరించారు. మంగళవారం మండలంలోని నెహ్రూనగర్, మూర్వకొండ, అడ్డపాడు సమీపంలోనికృష్ణానదిలో ఆయాగ్రామాల గట్ల నుండి బోట్లలో తెలంగాణ రాష్ట్రానికి మనుషులను, మోటార్బైకులను, ఇతర వస్తువులను తరలిస్తుండగా నెహ్రూనగర్ గ్రామానికి చెందిన కాశి వెంకటేశ్వర్లు, గొడుగు వెంకటాముడు, గొడుగు పక్కీరయ్యల పైన కేసునమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.అనుమతులు లేకుండా బోట్లు నడిపినట్లైతే చట్టప్రకారం వారిపై కఠిన చర్యలు తప్పవని ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున హెచ్చరించారు.

## "వాల్మీకి విగ్రహావిష్కరణ కార్యక్రమం జయప్రదం చేయండి'

**కొలిమిగుండ్ల, అక్టోబరు 10, ప్రభాతవార్త :** అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో ఈనెల 20వ తేదీన నిర్వహించే వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని వాల్మీకి సామాజిక వర్గ ప్రజలు విజయవంతం చేయాలని వాల్మీకి సంఘం నేతలు పిలుపునిచ్చారు. తాడిపత్రి వాల్మీకి సంఘం నేతలు నల్లబడిన్నె రాజు, హనుమంతు, రామాంజనేయ తదితరులు కొలిమిగుండ్ల మండల వాల్మీకి సంఘం నేతలతో మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయంలో వాల్మీకి విగ్రహావిష్కరణ గోడపత్రికను వారు విడుదల చేశారు. కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాల్లో వాల్మీకి బోయ సామాజిక వర్గ ప్రజలు అత్యధికంగా ఉన్నారని, పక్కనే తాడిపత్రిలో జరుగుతున్న విగ్రహావిష్కరణకు వేలాదిగా తరలివచ్చి వాల్మీకుల ఐక్యత చాటాలని నాయకులు విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల మండల వాల్మీకి సంఘం అధ్యక్షులు ఊబల నరసింహుడు, బెలుం హుసేనయ్య, గొర్విమానుపల్లె సర్పంచ్ రామాంజనేయులు, బోయ జగన్, సుంకన్న, బెలుంశింగవరం కంబయ్య, ఎంకె.నాయుడు, రంగస్వామి, కనకాద్రిపల్లె మాజీ సర్పంచ్ ఓబులేసు, నాగయ్య, రమణయ్య, శీను, కంబగిరిస్వామి, బేకరీ వెంకటేష్ పాల్గొన్నారు.

## వైద్య రంగానికి దేశానికే ఆదర్శం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం

**హొళగుంద, అక్టోబరు 10, ప్రభాతవార్త :** వైద్య రంగానికి దేశానికే ఆదర్శం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అని,ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా గడప ముందుకే వైద్య సేవలు అందించిన ఏకైక ప్రభుత్వం జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం అని లింగంపల్లి సర్పంచ్ పద్మావతి,వైద్యులు న్యాటన్,ధారా,ఎంపిడిఓ సుహాసిని,తహశీల్దార్ హుసేన్సాబ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని లింగంపల్లి గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్మోహన్రెడ్డి ఆరోగ్యశ్రీ ద్వారా అనేక రోగాలకు ఉచిత వైద్యం అందిస్తున్నారన్నారు. అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టి వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. నవరత్నాల ద్వారా అన్ని రంగాలకు ప్రయోజనం కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్ జగన్మోహన్రెడ్డి పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ఇంటివద్దకే పేదలకు వైద్య పరీక్షలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి చంద్రమోళేశ్వరగౌడ్,పంచాయతీ కార్యదర్శి రంగస్వామి,జెసిఎస్ మండల కన్వీనర్ మల్లికార్జున.ఎంపిటిసి తనయుడు శ్రీధర్ ఆచారి,మాజీ ఎంపిటిసి విరుపాక్షి రెడ్డి,వైసిపి సచివాలయ కన్వీనర్ కిష్టప్ప,యువ నాయకులు శంభులింగ,మౌనేష్,ఈశ్వర్,నవీన్,రామాంజి, గద్దప్ప,నాగరాజు,వాలంటీర్లు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జనం లేక వెలవెలబోయిన జగనన్న ఆరోగ్య సురక్ష

**పత్తికొండ, అక్టోబరు 10, ప్రభాతవార్త :** పేదప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారు. అయితే పట్టణంలో సచివాలయం-2 పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి జనం లేక వెలవెలబోయినది పలువురు చర్చించుకుంటున్నారు. అయితే అధికారులు ప్రజలకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలం కావడంతో ఈ దుస్థితి నెలకొంది. ఎంపిడిఓ సెలవుపై వెళ్లడంతో కార్యక్రమానికి హాజరు కాలేకపోయారు. అయితే ఈఓఆర్డి కూడా సమావేశానికి హాజరు కాలేదు. రెండవ సచివాలయ ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా కార్యక్రమాన్ని నిర్వహించడంతోనే జనం లేక వెలవెలబోయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం,అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోలేకపోయామని ప్రజలు మండిపడుతున్నారు. అధికారులు ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు.

## బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

**కర్నూలుమున్సి పాలిటీ, అక్టోబర్10, ప్రభాతవార్త:** స్థానిక ఎస్బీఐ కాలనీలోని నగరపాలక న్యూ కౌన్సిల్హాల్ నందు ఆంధ్రప్రదేశ్ బాల్య వివాహ నిరోధక నిబంధనలు-2023 పై,వార్డు సచివాలయ పరిపాలన,మహిళా శిశుసంరక్షణ కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సులో కమిషనర్ భార్గవ్తేజ మాట్లాడుతూ బాల్యవివాహాల సామాజిక రుగ్మతను నిర్మూలించే బృహత్తర బాధ్యత మనందరి పై ఉందని,బాల్య వివాహాల నిర్మూలన ద్వారానే దేశపురోభివృద్ధి సాధ్యమని తద్వారానే మాతా శిశు మరణాలు నిరోధించడం సాధ్యమని ఈ విషయం పై కార్యదర్శులందరూ తమ పరిధిలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తూ ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని కోరారు.ఈ సదస్సులో ఎస్బీసీసీ కో ఆర్డినేటర్ శ్రీనివాసులు,సీడీపీవో జి.అనురాధ,సామాజిక కార్యకర్త ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యానికి భద్రత: ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి..

**సజ్జలగుడ్డం(కోసిగి), అక్టోబరు 10, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం సమాగ్రాభివృద్ధి, సంక్షేమంతో పాటు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నారని మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి అన్నారు.. మంగళవారం కోసిగి మండలంలోని సజ్జలగుడ్డం సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మండల ఇంచార్జ్ మురళీమోహన్రెడ్డితో కలసి ఎంఎల్ఎ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జెకే.నరసమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రోగులకు చేస్తున్న వైద్య పరీక్షలపై వాకాబు చేసారు.. అలాగే అంగన్వాడీ కేంద్రాలలో సూపర్వైజర్ కాత్యాయిని ఆధ్వర్యంలో ప్రదర్శించిన పౌష్టికాహార ప్రదర్శనను ఎంఎల్ఎ తిలకించారు..అలాగే గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించారు.. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.. గతంలో పిహెచ్సీలో ఒక వైద్యుడు మాత్రమే ఉండేవారని అటువంటింది ఇప్పుడు ప్రతి పిహెచ్సికి ఇద్దరు డాక్టర్లను నియమించడంతో పాటు ఆసుపత్రిలల్లో ఎక్కడా పోస్టులు ఖాళీ ఉండకుండా వైద్య సిబ్బందిని భర్తీ చేసారన్నారు.. అలాగే ప్రతి మండలానికి 104 వాహనం కేటాయించి ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా సేవలను అందిస్తున్నట్లు వెల్లడించారు.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు వరంగా మారిందన్నారు.. నాడు దివంగత నేత వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి పేద ప్రజలకు దేవుడయ్యారన్నారు..ప్రతి ఒక్కరికి ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా ఖరీదైన వైద్య సేవలు, చికిత్సలు అందించాలని, ఎంత ఖర్చు అయినప్పటికీ భరించుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి తెలిపారు.. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, అర్లబండ సహకార సంఘం అధ్యక్షులు నాడిగేని నరసింహులు, ఐరన్గల్ శ్రీనివాసరెడ్డి, జగదీష్స్వామి, కో-ఆప్షన్ సభ్యులు షౌకత్ అలీ, హోళగుంద కోసిగయ్య, బుల్లి నరసింహులు, దొడ్డి నరసన్న, కెయినరసింహులు, జెకేమల్లయ్య, మల్లికార్జునగౌడ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## కర్నాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం

**ప్యాపిలి అక్టోబరు10(ప్రభాతవార్త):** మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో మంగళవారం దాడులు నిర్వహించి 50 కర్నాటక మద్యం ప్యాకెట్లు, 15 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎన్ఫోర్స్మెంట్ సిఐ జి.భీమలింగ తెలిపారు.దాడులలో కర్నాటక మద్యం ప్యాకెట్లను, సారాను విక్రయిస్తున్న ఎక్కలురి రంగమ్మ అనే మహిళను అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. కర్నూలులో నివసిస్తున్న ప్యాపిలికి చెందిన వ్యక్తి కర్నాటక మద్యం ప్యాకెట్లు, తుగ్గలి మండలంలోని రోళ్లపాడు తాండకు చెందిన మూడవత్ రాజునాయక్ అనే వ్యక్తి సారాను సరఫరా చేస్తున్నారని గుర్తించామని, ముగ్గురిపై కేసు నమోదు చేశామని, అరెస్టు చేసిన మహిళను మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా రిమాండ్కు పంపారని సిఐ భీమలింగ తెలిపారు.

## రైలులో తరలిస్తున్న కర్ణాటక మద్యం పట్టివేత

**ఆదోనిలీగల్, అక్టోబర్10, ప్రభాతవార్త ;** రైలులో అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు రైల్వే ఎస్ఐ ఎం.రామస్వామి తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మంగళవారం 11 గంటలకు నాగర్కోయిల్ ఎక్స్ప్రెస్లో జనరల్ కోచ్లో బాత్రూమ్ వద్ద అనుమానస్పదంగా ఉన్న నాలుగు బ్యాగులలో పది బాక్సుల్లో కర్ణాటక ఒరిజినల్ ఛాయిస్ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకోగా, మొత్తం 960 ప్యాకెట్లు (90 మి.లీ.) వీటి విలువ రూ.45 వేలు ఉంటుందన్నారు. వీటిని ఆదోని సెబ్ వారికి అప్పగించినట్లు చెప్పారు.

## పేదల ఆరోగ్యానికి పెద్దపీట

**నంద్యాల సిటి, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు వైయస్ఆర్ నగర్ వైకాపా పార్టీ ఇంచార్జ్ టి వి రమణ తెలిపారు. మంగళవారం వైయస్ఆర్నగర్లోని ప్రతి ఇంటివద్దకు వైద్యసిబ్బందిని తీసుకెళ్లి దగ్గరుండి రమణ వైద్యపరీక్షలు చేయించారు. ఈసందర్భంగా టివి రమణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి హయాంలో వైద్యరంగానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. రాష్టంలో ఇటీవల కొత్తగా మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడంతో పాటు పెద్ద ఎత్తున డాక్టర్ల నియామకం చేపట్టడం జరిగిందన్నారు. అంతేకాక జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్నిచేపట్టి రాష్టంలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. వైయస్ఆర్ నగర్లో కూడ వైద్య సిబ్బంది 7 రకాల పరీక్షలు నిర్వహించారన్నారు. బీపీ, షుగర్, హెచ్పి, మలేరియా, డెంగ్యూ పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈనెల 26వ తేది వైయస్ఆర్నగర్లో ప్రత్యేక వైద్య బృందంచే జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ ఎస్ అంకాలయ్య, గృహసారథి రహిమాన్,ఎఎన్ఎం రమాదేవి, ఆశా వర్కర్లు సుభద్ర, ప్రశాంతి, కుమారిలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అత్యవసర సమావేశం

**కర్నూలు న్యూసిటి, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వారి ఆదేశానుసారం 13-10-2023న ఉదయం 10 గంటలకు కర్నూలు, నంద్యాల జిల్లాల తెలుగుదేశం పార్టీ అత్యవసర సమావేశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించబడునని సమావేశానికి టిడిపి పోలిట్బ్యూరో సభ్యులు, రెండు పార్లమెంటు నియోజకవర్గాల పార్టీ ఇంచార్జీలు, 14 అసెంబ్లీ నియోజకవర్గాల అసెంబ్లీ ఇంచార్జీలు,శాసన మండలి సభ్యులు హాజరుకావాల్సిందిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు బిటి నాయుడు, నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు మల్లెల రాజశేఖర్లు తెలిపారు.

## ఆరోగ్య సురక్ష ఉచితం వైద్యశిబిరం కార్యక్రమం

**గోనెగండ్ల అక్టోబరు 10 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బి.అగ్రహారం గ్రామంలో సర్పంచ్ రంగారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.వైద్య సిబ్బందిచే ఇంటింటి సర్వే నిర్వహించి ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు జిల్లా మలేరియా అధికారి డా.నూకరాజు,తహశీల్దార్ వేణుగోపాల్,ఎంపీడీవో ప్రవీణ్కుమార్,మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య సమస్యలు ఏవైనా ఉంటే ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.240 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాగేష్, వైద్యులు రంగ రవళి,రుక్సానా, అపర్ణ,సింధూర, పంచాయతీ కార్యదర్శిలు బి.వెంకటేశ్వర్లు,సచివాలయ ఉద్యోగులు,వైద్య సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అదిక మోతాదులు పురుగు మందుల వాడ పంటలను నాశము చేసుకోకండి

**కోవెలకుంట్ల, అక్టోబరు 10 ప్రభాతవార్త :** టెక్నాలజీ పెరుగుతున్న కూడా రైతులు నానా రకాలైన పురుగుల మందులను వాడి పంటను నాశము చేసుకుంటున్నారని వ్యవసాయశాస్త్ర వేత్త బాలరాజు రైతులకు సూచించారు. ముఖ్యంగా పండ్ల తోటలకు సరి చాలా రకాలైప క్రిమిసంహారికి మందులను వాడవద్దని చెప్పారు. అందులో బాగంగాకింది పంటలకు ఈమందులను పిచికారి చేయవద్దని అయన చెబుతున్నారు.జొన్న, శనగ, సోయాబిన్ పంటలకు-అముదము, ప్రొద్దుతిరుగుడు బెండా, వంకాలలకు మలాధియాన్ వాడవద్దు అన్నారురుజూట్ యాలుకలు,జొన్న, పంటలకు క్వినాల్ఫాస్ను వాడవద్దని అంటున్నారు.జొనక్న జామ,టాపియోకా పంటలకు-మ్యాన్కోజెబ్ పంటను పిచికారి చేయరాదని చెబుతున్నారు.అలూ,వేరుశనగ పంటలకు అక్సీఫ్లోరెఫెన్ మందును పిచికారి చేరాదని చెప్పారు.పండ్లు కూరగాలు పంటలకు డైమిథొయేట్ క్రిమిసంహర్కి మందును పిచికారి చేయవద్దని చెప్పారు. రేగు,నిమ్మ, పోగాకు బత్తాయి పంటలకు క్లోరోఫైరిఫాస్ మందుద అసలు పిచికారి చేరాదని అంటున్నారు.

## రాష్ట్రస్థాయి పరిశోధనలకు కెఎంసి విద్యార్థుల ఎంపిక

**కర్నూలు అర్బన్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** వైద్య విద్యార్థుల్లో పరిశోధన అసక్తిని పెంపొందించడం కోసం డా,వైయస్ఆర్ యుఎంఎస్ విజయవాడ స్టూడెంట్ రీసర్చ్ స్కాలర్షిఫ్ అను ప్రొగ్రామ్ను 2021లో ప్రారంభించారు. ఇందులో భాగంగా 2023 సంవత్సరానికి గాను కర్నూలు వైద్యకళాశాల నుండి వివిధ రకాల పరిశోధనల కోసం నలుగురు రెండవ సంవత్సరం వైద్య విద్యార్థులు ఎం సాయిప్రణిత్, కె అనుష్, స్నేహిత, నవీన్రెడ్డి ఎంపికయ్యారు. ఇంతటి గొప్ప అవకాశాన్ని అందిపుచ్చుకున్న వైద్య విద్యార్థులను కర్నూలు వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా.పి సుధాకర్ అభినందిస్తు విద్యార్థులు మరింత అసక్తితో రోగనివారణ, చికిత్సలకు ఉపయోగపడే దిశగా అవిష్కరణలకు ప్రయత్నించాలని హితవు పలికారు. ఈపరిశోధన ప్రతిపాదనలలో భాగంగా సరైన సూచనలు, సలహాలు, ఇస్తు ముఖ్యపాత్ర పోషించిన ఫార్మ కళాశాల విభాగాధిపది డా. పుసులూరి రాజేష్ని ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు.

## చుంచు ఎర్రగుడి రామలింగేశ్వరస్వామి ఆలయంలో తెదేపా నాయకుల పూజలు

**క్రిష్ణగిరి, అక్టోబర్10, ప్రభాతవార్త :** క్రిష్ణగిరి మండల పరిధిలోని చుంచు ఎర్రగుడి గ్రామంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం మండల తెదేపా అధ్యక్షులు కటారికొండ మర్రి శ్రీరాములు పార్టీ నాయకులతో కలసి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా 101 టెంకాయలు కొట్టి పూజలు చేశారు.తమ నాయకుడు త్వరగా విడుదల కావాలని మొక్కుకున్నారు.వైకాపా ఆగడాలు ఎక్కువయ్యాయన్నారు.రాబోవు రోజుల్లో తెదేపా నాయకులు,కార్యకర్తలు ఓటుతో వైకాపాకు బుద్ధి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు బొంతిరాళ్ల రఫి,పార్టీ నాయకులు ఆలంకొండ రఫి,రామక్రిష్ణపురం దామోదర్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన అవుకు ఎస్ఐ

**బనగానపల్లె, అక్టోబర్10, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని మండల సమీక్షా సమావేశ భవనంలో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని అవుకు పోలీస్స్టేషన్లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ మేకల విష్ణునారాయణ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ అవుకు మండలంలో శాంతిభద్రతలకు విఘాతం ఎవరు కలిగించిన కూడా ఉపేక్షించవద్దని తెలిపారు.

## వైసీపీ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే కాటసాని

**బనగానపల్లె, అక్టోబర్10, ప్రభాతవార్త:** మండలంలోని చెరువుపల్లె గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు చిన్న ఉసేని అనారోగ్య కారణాలతో బనగానపల్లె ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు.ఈ విషయాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలుసుకుని చెరువుపల్లెకు వెళ్లి చిన్న ఉసేనిని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని అండగా ఉంటానని ఎమ్మెల్యే ఆయనకు భరోసానిచ్చారు.ఎమ్మెల్యే వెంట వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండం శేషిరెడ్డి,వైసీపీ నాయకులు పుల్లయ్య,సర్పంచ్ గడ్డల బాషా,సూర్యనారాయణరెడ్డి,భూపాల్,రామసుబ్బయ్య,బావాజీ తదితరులు ఉన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోండి - ఎమ్మెల్యే కాటసాని

**బనగానపల్లె, అక్టోబర్10, ప్రభాతవార్త:** మండలంలోని చెరువుపల్లె గ్రామంలో బనగానపల్లె మండల అభివృద్ధి అధికారి ఏ.శివరామయ్య ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర ప్రజల ఆరోగ్య శ్రేయస్సే వైసీపీ ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఉపయోగించుకుని ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అలాగే బనగానపల్లె నియోజకవర్గంలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండం శేషిరెడ్డి,వైసీపీ సీనియర్ నాయకులు పుల్లయ్య,సర్పంచ్ గడ్డల బాషా,నాగయ్య, రామసుబ్బయ్య,భూపాల్,ఇమామ్ ఉసేన్,సూర్యనారాయణరెడ్డి,బావాజీ,ప్రభుత్వ వైద్యుడు శివశంకరుడు, లక్ష్మి,ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తూ ఎస్సార్బీసీ కాలువలో కొట్టుకుపోయి యువకుడు మృతి

**బనగానపల్లె, అక్టోబర్10, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామ సమీపంలోని ఎస్సార్బీసీ కాలువలో మధు(24)అనే యువకుడు గల్లంతైన ఘటన సోమవారం చోటు చేసుకుంది.గల్లంతైన యువకుడు మధుతో పాటు మరో ముగురు వ్యక్తులు ఎస్సార్బీసీ కాలువలో నీటి పైపులు అమర్చేందుకు ఎస్సార్బీసీ కాలువలోకి దిగడం జరిగింది.కాలువలో నీటి ప్రవాహం ఉధృతంగా ఉండడంతో యువకుడు మధు చేతిలో ఉన్న తాడు తప్పిపోవడంతో కాలువలో దిగిన యువకుడు నీటి ప్రవాహంలో గల్లంతై సోమవారం కొట్టుకుపోవడం జరిగింది.యువకుడు మధు ఎస్సార్బీసీ కాలువలో కనిపించకపోవడంతో కాలువలోకి దిగిన ముగ్గురు ఆందోళనతో కేకలు వేయడంతో పెద్దఎత్తున స్థానికులు ఘటన స్థలానికి చేరుకున్నారు.యువకుడు గల్లంతైన సమాచారం నందివర్గం పోలీసులకు ఇవ్వడంతో ఎస్ఐ రామాంజనేయరెడ్డి ఘటనస్థలానికి చేరుకుని పరిశీలించారు.24గంటలు గడిచిన అనంతరం నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన యువకుడు బనగానపల్లె పట్టణ సమీపంలో రవ్వలకొండ దగ్గర మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. యువకుడు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించి మృతుడు తండ్రి మల్లేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు.

## రైతన్న జర ఆలోచించరాదే...

**గడివేముల, అక్టోబర్10, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన గడివేములనుంచి నంద్యాలకు వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్డుపై రైతన్నలు ధాన్యం ఆరబోశారు. ధాన్యం కుప్పలు సగం రోడ్డు వరకు ఉండడం, వాటి వద్ద రాళ్లు పెట్టడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. రాత్రి సమయాల్లో ధాన్యం కుప్పలను, అలాగే వదిలేసి వాటి వద్ద రోడ్డుపై పెద్దపెద్ద రాళ్లు ఉంచడంతో వాటిని గమనించకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. వివిధ శాఖల్లో పనిచేసే మండలాధికారులు నిత్యం నంద్యాల నుంచి గడివేములకు అదే రోడ్డుపై ప్రయాణాలు సాగిస్తున్నప్పటికీ ఏ అధికారి కూడా ఎవరికి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇప్పటికైనా ప్రమాదాలు జరగక ముందే అధికారులు రైతన్నలను అప్రమత్తం చేసి ధాన్యం కుప్పలను కల్లాల్లో ఆరవేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించి, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## వార్డుల అభివృద్ధికి కృషి ; యువనేత జయమనోజ్రెడ్డి

**ఆదోనిటౌన్, అక్టోబర్10, ప్రభాతవార్త ;** గల్లీ వీధులను మొదలుకొని పెద్దపెద్ద రోడ్లు, కాలువలు, తాగునీటి పైపులైన్లు తదితర సౌకర్యాలు కల్పించడమే వైఎస్సార్సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సాయిప్రసాద్రెడ్డి తనయుడు, యువనేత జయమనోజ్రెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ బోయ శాంతలు పేర్కొన్నారు. ఈ మేరకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని 10వ వార్డులో గడపగడపను సందర్శించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.ప్రరస్తుతం చేస్తున్న అభివృద్ధి పనులు, చేపట్టబోయే పనులను వివరిస్తూ ముందుకు సాగారు. ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని, వాటిని ఎమ్మెల్యే సాయిప్రసాద్రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా లక్షాదికారులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక్పరరతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని ఆరోపించారు. పేదలకు మంచి జరుగుతుంటే చూసి ఓర్వలేక బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని ప్రతిపక్షాల తీరుపై మండిపడ్డారు. పింఛన్దారులకు రూ.3 వేలు పింఛన్ అందించేందుకు సీఎం జగన్మోహన్రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పట్టణాధ్యక్షుడు దేవా, యువజన నాయకులు సన్నీ, కౌన్సిలర్లు సురేష్, రహీమ్, నాయకులు మధు, దుర్గప్ప, గోవిందు, ధనుష్, సునాక్, సందీప్, రీతూసింగ్, అమిత్, హనుమంతు, చిరంజీవి, నారాయణగౌడ్, ఉస్మాన్, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సామాజిక స్పృహలోనూ ముందుడే సంఘం యూటీఎఫ్

**ఆదోనిలీగల్, అక్టోబర్10, ప్రభాతవార్త ;** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై పోరాడడంలోనూ గాక సామాజిక స్పృహలోనూ ముందుడే సంఘం యూటీఎఫ్ అని ఆ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆదోని ఎమ్మార్సీ కార్యాలయంలో అకౌంటెట్గా పనిచేస్తున్న రమణ అకాల మరణణ చెందాడు. యూటీఎఫ్ ఆదోని డివిజన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల నుంచి సేకరించిన దాదాపు రూ.73 వేలు వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి టి.గాదిలింగప్ప మాట్లాడుతూ ఆర్థిక సాయం చేయాలన్న యూటీఎఫ్ ఇచ్చిన ఒక పిలుపుకు స్పందించిన ఉపాధ్యాయులు అందించిన సాయం రూ.73 వేలు సేకరించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయ ఉద్యమంలోనే కాదు సామాజిక స్పృహలోనూ ముందుండే సంఘం యూటీఎఫ అని చెప్పారు. ఆదోని మండలాధ్యక్షులు వై.రామాంజనేయులు, జిల్లా ఆడిట్ సభ్యులు మల్లికార్జున మాట్లాడుతూ సమగ్రశిక్షలో పనిచేస్తూ అకాలమరణం చెందిన రమణ కుటుంబానికి రావాల్సిన రూ.2 లక్షలు వెంటనే మంజూరు చేసి మనావతా దృక్పథంతో ఉటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి భరోసా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమలంఓ జిల్లా ఆడిట్ సభ్యులు మల్లికార్జున, సీనియర్ నాయకులు సునీల్రాజ్కుమార్, నరసయ్యగౌడ్, బసప్ప, రంగన్న, జంబులింగయ్య, బాలాజీరావు, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు....

**గడివేముల, అక్టోబర్10, ప్రభాతవార్త ;** గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఆర్.వర్జిల్జాన్, ఆర్.సుస్మిత, పి.నీలిమ, ఎ.ప్రవీణ్కుమార్రెడ్డి, టి.శ్రీనివాసులు కలిసి పాఠశాలలో మొక్కలు నాటారు. మొక్కలు నాటడం వల్ల చాలా లాభాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమం గురించి పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు మాట్లాడుతూ భూమిపై చెట్లు అనేవి లేకపోతే మనిషి జీవించలేడడని చెప్పారు. మనిషికి ఆక్సిజన్ లేకుండా బతకలేదని, మనిషికి ఆక్సిజన్ ఎంతో అవసరమని, ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని పెంచాలని పిలుపునిచ్చారు. చెట్లకు గొప్ప లక్షణం ఉందని, కార్బన్ డై ఆక్సైడ్ వాయువుని చెట్లు పీల్చుకొని, మంచి గాలిని బయటకు విడుస్తాయని చెప్పారు. చెట్లు ఉంటే సకాలంలో వర్షాలు కురుస్తాయని, రైతులు పాడి పంటలు కళకళ్లాడుతాయని చెప్పారు. చెట్ల యొక్క గొపతనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు, పాఠశాల ఏఓ ఎంబీఎన్ రాఘువేంద్రరావు, పాఠశాల అధ్యాపక బృందం ఉన్నారు.

## క్రీడల్లో రాణించే విద్యార్థులకు మంచి భవిష్యత్

**కౌతాళంరూరల్, అక్టోబర్10, ప్రభాతవార్త ;** రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలకు మండంలోని ఉరుకుంద జెడ్పీహెచ్ఎస్ పాఠశాల నుంచి పై ఇంఇ లలిత అనే విద్యార్థి ఎంపికైనట్లు హెచ్ఎం సునీతదేవి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆ విద్యార్థినిని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుంచి విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషించదగ్గ విషయమన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా పీఈటీలు శిక్షణ ఇస్తున్నారన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీడీ ఈరన్న, పీఈటీ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల కావాలంటూ ప్రత్యేక పూజలు

**ఆత్మకూరు అక్టోబర్10, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ఆదినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులకు నిరసనగా మంగళవారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో తెలుగుదేశం పార్టీ సినియర్ నాయకులు శ్రీశైలం మాజీ ట్రస్టు బోర్డు చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కంచర్ల గోవిందరెడ్డి, ప్రముఖ న్యాయవాది గిరిరాజు, మండల అధ్యక్షులు శివప్రసాద్రెడ్డి, పట్టణ అధ్యక్షులు జట్టి వేణు, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, రాంమూర్తిల ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సామూహిక రిలేనిరహారదీక్షలను 28వ రోజు యదావిదిగా కొనసాగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు వెలుగోడు, మహనంది మండలంలో మసీదుపూరం, బండిఆత్మకూరు, ఆత్మకూరు మండలాల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో దీక్షలు కొనసాగిస్తున్నామని అన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టులు చేయడంలో రాజకీయ కుట్ర దాగి ఉందని తెలియజేశారు. చంద్రబాబునాయుడు విడుదలయ్యే వరకు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామనర్సయ్య, చిన్న నాగేంద్ర, మల్లికార్జునరెడ్డి, శంకర్, రమణ, సుబ్బరాజు, మాజీ గ్రామ సర్పంచ్ రవీంద్రబాబు, న్యామతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి దేశోద్ధారకులు

**- ప్రధానోపాధ్యాయురాలు ఆర్.జానకి**



**బనగానపల్లెరూరల్,అక్టోబర్10,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఆర్.జానకి అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు ఆర్.జానకి మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించడం,ఉపాధ్యాయుల చక్కని బోధన విద్యార్థులకు అందించడం,వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.అలాగే నేటి విద్యార్థులు రేపటి దేశోద్ధారకులుగా తయారుకావాలని ఆమె సూచించారు.అదే విధంగా విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు బోధన కొనసాగించాలని ఆమె కోరారు.విద్యార్థుల క్రమశిక్షణ విషయంలో తల్లిదండ్రుల పాత్ర ఉంటుందని ఆమె పేర్కొన్నారు.అనంతరం ఆంగ్ల ఉపాధ్యాయుడు యాగంటప్ప మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు చెప్పే బోధన అర్థంకాకపోయినా,సందేహాలు నివృత్తికి ఎన్నిసార్లయినా బోధిస్తామని ఆయన తెలిపారు.అలాగే భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు బి.మాధవస్వామి మాట్లాడుతూ తల్లిదండ్రుల యొక్క కష్టాన్ని అర్థం చేసుకుని విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా చదువులో ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని సూచించారు.మంచి క్రమశిక్షణ,గౌరవించడం,సమాజం పట్ల అవగాహన అన్ని పాఠశాలల్లోని లభిస్తాయని వాటిని నేర్చుకుని విద్యార్థులు సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని ఆయన కోరారు.తల్లిదండ్రులు పిల్లల ఎదుగుదలకు,చదువుకు తమ వంతు సహాయ సహకారాలను,సమయాన్ని కేటాయించి వారిని టీవీలకు,మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని కోరారు.అలాగే పాఠశాలలో చదువుతున్న పిల్లలందరు ఉపాధ్యాయులకు పిల్లలేనని వారిని అత్యున్నతస్థితికి తీసుకురావడానికి శక్తివంచనాలేకుండా కృషిచేస్తామని తెలియజేశారు.తదనంతరం సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు లక్ష్మణమూర్తి,జరీనాబేగంలు మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణ తప్పుతున్నారంటే అందులో తల్లిదండ్రుల పాత్ర ఉంటుందని రెండువైపులా సమస్యకు పరిష్కారం వెతకాల్సిన అవసరం ఇటు పాఠశాల వైపు,అటు తల్లిదండ్రుల వైపు ఉంటుందని తెలిపారు. పాశ్చత్య నాగరికత వైపు విద్యార్థులు ఎక్కువగా మొగ్గు చూపడం వల్ల చదువు మీద దృష్టి ఉంచలేపోతున్నారని వాటిని కట్టడం చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పై ఉంటుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ పిల్లల పట్ల ప్రేమ,అనురాగం, అభిమానం,ఆప్యాతతో కూడిన విద్యను అందించాలని ఉపాధ్యాయుల పట్ల గౌరవం ఉండేలా విద్యార్థులు నడుచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాదరెడ్డి,ఖాద్రీ,హనిఫ్,సంగయ్య, సుధాకర్,ఉపాధ్యాయినిలు స్వర్ణలత, వరలక్ష్మి,ఓబులమ్మ,రేణుకదేవి, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బాబు అక్రమ అరెస్టుపై తెదేపా శ్రేణుల పూజలు

**వెల్దుర్తి,అక్టోబర్10,ప్రభాతవార్త :** తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా వెల్దుర్తి మండలంలో తెదేపా శ్రేణులు ఆలయాల్లో పూజలు నిర్వహించి,టెంకాయలు కొట్టి మొక్కుకున్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రమైన వెల్దుర్తి తెదేపా కార్యాలయం నుంచి జిల్లాతెదేపా నాయకులు బొమ్మనశివశంకర్‌రెడ్డి,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డిల ఆధ్వర్యంలో బైక్‌లపై ర్యాలీగా పట్టణ సమీపంలోని రేణుక ఎల్లమ్మ,బ్రహ్మగుండంలోని బ్రహ్మేశ్వరస్వామి ఆలయాలకు పార్టీ నాయకులు,కార్యకర్తలు చేరుకొని 101 టెంకాయలు కొట్టి తమ నాయకుడు త్వరగా విడుదల కావాలని ఆ స్వామి అమ్మవార్లను కోరుకున్నారు.అదేవిధంగా మండలంలోని గుంటుపల్లి గ్రామంలో గ్రామ తెదేపా నాయకులు ఈదుల వెంకటరాముడు ఆధ్వర్యంలో గ్రామ సమీపంలోని గుంటి రంగస్వామి,రామళ్లకోటలో తెదేపా గ్రామనాయకులు రామ క్రిష్ణఆచారి,పార్టీ నాయకులతో కలిసి వనంశ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి చంద్రబాబునాయుడు త్వరగా విడుదల కావాలని కోరుతూ అర్చన చేయించారు.అనంతరం వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంతో ప్రజలు విసుగుచెందారు.తెదేపాకు పట్టం కట్టేందుకు ప్రజలంతా సంసిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా నాయకులు బొమ్మనశివశంకర్‌రెడ్డి,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,బొమ్మన రమాకాంత్‌రెడ్డి,గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు,వీరభద్రుడు, రామచంద్రనాయుడు,సుధాకర్‌గౌడ్,కలుగోట్లరామక్రిష్ణ, రామళ్లకోట రామక్రిష్ణఆచారి,బాబుగౌడ్,చంద్రశేఖర్‌రెడ్డి,ఖాజామొహిద్దీన్,శశి,మీసాల శ్రీను,రాఘవేంద్రగౌడ్,రాంబాబు,సూరాంజనేయులు,ప్రసాద్,చందు,ముల్లబషీర్,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యసురక్షలో అందరికి భాగస్వామ్యం



**నందవరం, అక్టోబరు 10, ప్రభాతవార్త:** జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రతిఒక్కరిని ఆరోగ్యంగా ఉంచేందుకు ఈకార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఎంపిడిఓ దశరథరామయ్య అన్నారు. మండల పరిధిలోని నాగులదిన్నె గ్రామంలో మంగళవారం జరిగిన సురక్ష కార్యక్రమం డా.సౌజన్యలత ప్రారంభించారు. ఈవైద్యశిబిరంలో పేద ప్రజలందరికి వైద్యసేవలు అందించి ఉచితంగా మందులను అందజేశారు. ఈశిబిరంలో రక్తపరీక్షలు, బిపీ, షుగర్, కళ్ళ పరీక్షలు నిర్వహించి ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుచరిత, వైద్యబృందం, సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, అయాలు, గ్రామ వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం




**నందికొట్కూరు,అక్టోబర్ 10,ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని మహిళా సాధికారిత విభాగంలో అధ్వర్యంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డా.తాజుద్దీన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ గ్రేడ్ 1సూపర్‌వైజర్ కె.వి.రమణమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు బాల్య వివాహాలు వలన వచ్చే నష్టాలను వివరిస్తు బాల్య వివాహమాల చట్టం గురించి వివరించారు. బాలికలకు విద్యను అంధించడంలో కీలక పాత్రను తెలిపారు.అంతర్జాతీయ బాలిక దినోత్సవం సంధర్భంగా నిర్వహించిన క్రీడలు, పోష్టల్ ప్రజెంటెషన్‌లో పాల్గొన్న విజేతలకు మరియు జడ్పీహెచ్ స్కూల్‌లో నిర్వహహించిన స్టూడెంట్ ఔట్రీచ్ ప్రోగ్రాంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రిన్సిపల్ బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో అద్యాపకులు పర్వీన్, వి.చిట్టెమ్మ, సుమలత, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుపై పెట్టిన అక్రమకేసు నుండి బయటకు రావాలనీ ప్రత్యేక పూజలు - సర్పంచ్ శేషమ్మ



**పగిడ్యాల, అక్టోబరు 10,ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసు నుండి బయటకు రావాలనీ కోరుతూ పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో వెలసిన శ్రీకాశేశ్వర, నందీశ్వర స్వాములవారి ఆలయాలలో మంగళవారం గ్రామ సర్పంచ్‌పిట్టల శేషమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎఫ్ఐఆర్‌లో చంద్రబాబు పేరులేకున్నా అక్రమంగా కేసునమోదు రాజమండ్రి జైలుకు పంపారనీ ఎలాగైనా చంద్రబాబును విడుదల చేయాలనీ స్వాములవారికి కోరామనీ సర్పంచ్ పిట్టల శేషమ్మ తెలిపారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు డాక్టర్ పిట్టల నాగశేషులు, పులికంటి, లక్ష్మన్న, కాశీ, మిద్దె బాబు, కె.సాంబశివుడు, శాతనకోట ఈశ్వరయ్య, శివపురం నాగేశ్వరావు, జనసేన నాయకులు సాయికృష్ణ, అవినాస్ టిడీపి అభిమానులు పాల్గొన్నారు.

# కొత్తగా నిర్మించనున్న షాపులకు బహిరంగ వేలం రద్దు




**కర్నూలు అర్బన్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** వ్యవసాయ మార్కెట్ కమిటీ కర్నూలు వారు మంగళవారం జరగాల్సిన మార్కెట్ కమిటీ వెలుపల కొత్తషాపులకు బహిరంగ వేలం ప్రకటన కొన్ని అనివార్య కారణాల వల్ల రద్దుచేసినట్లు మార్కెట్ కమిటీ వారు తెలిపారు. అయితే షాపులకు తదుపరి బహిరంగ వేలం ఎప్పుడు జరుగుతుందో కమిటీ వారు నిర్ణయించిన తరువాత తేదిని పత్రికా ప్రకటన ద్వారా లేదా ఫోన్ ద్వారా తెలియజేస్తామని కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు తెలిపారు.

# నిరాశ్రయులకు, వృద్ధులకు అండగా మేం ఉంటాం

**-మెప్మా మేనేజర్ విజయభాస్కర్**





**నంద్యాల హాస్పటల్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలోని నిరాశ్రయులకు మున్సిపాలిటి అధికారులు, శైలజా సర్వీస్ సొసైటి నిర్వాహకులు అండగా ఉంటారని మెప్మా సిటి మిషన్ మేనేజరు విజయభాస్కర్‌రెడ్డి, సొసైటి నిర్వాహకురాలు రాణిలు పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ నిరాశ్రయుల దినోత్సవం సందర్భంగా నంద్యాల మున్సిపాలిటి అధ్వర్యంలో వసతి గృహంలో నిరాశ్రయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అవగాహన కల్పించారు. గత వారం రోజుల క్రితం నంద్యాల రైల్వేస్టేషన్‌సమీపంలో కూడ వృద్ధులు, నిరాశ్రయుల కోసం వసతి గృహాన్ని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ప్రారంభించారు. వసతి గృహాలను తాగునీటి సౌకర్యం, ఆరోగ్య తనిఖీలు, ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలు అందిస్తామన్నారు. ఈసందర్భంగా వారు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణంలోని పలువురు నిరాశ్రయులు పాల్గొన్నారు.

# ఎఎన్ఎం ట్రైనింగ్ ప్రవేశ కోర్సుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు

**కర్నూలు అర్బన్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ప్రభుత్వ ప్రాంతీయ శిక్షణ (స్త్రీలు)కర్నూలు నందు 2023-24 విద్యాసంవత్సరానికి గాను రెండు సంవత్సరాలు ఉచిత మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ (స్త్రీలు), ఎఎన్ఎం ట్రైనింగ్‌కోర్సు నందు ప్రవేశం కొరకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరబడుచున్నవి. ఉచిత హాస్టల్ వసతి గలదు. మొత్తం సీట్లు 40. వయస్సు 31-12-2023 నాటికి 17 సంవత్సరాలు దాటి ఉండాలి. విద్యార్హతలు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత ( ఏ గ్రూప్ అయినా కావచ్చు) రిజిస్ట్రేషన్ ఫీజు రూ.50లు, ఎస్సీ, ఎస్టీ, బిసి అభ్యర్థులకు ఫీజు మినహాయింపు కలదు. ప్రవేశ ధరఖాస్తుల కొరకు ప్రభుత్వ ప్రాంతీయ శిక్షణ కేంద్రం (స్త్రీలు) కర్నూలు నందు సంప్రదించగలరు. లేదా ప్రభుత్వ వెబ్‌సైట్ హెచ్‌టిటిపి//సిఎఫ్‌డబ్ల్యు.ఏపీ.ఎన్ఐసి.ఇన్ నుండి పొందగలరు, ధరఖఖాస్తులు సమర్పించాల్సిన చివరితేది 31-10-2023 సాయంత్రం 5 పూర్తినింపిన ధరఖాస్తు ఫారాలకు ఎస్ఎస్‌సి, ఇంటర్, క్యాస్ట్, రెసిడెన్షియల్ సర్టిఫికెట్, 4, 10 స్టడి సర్టిఫికెట్లుతో పాటు మూడు ఫోటోలు జతపరచవలెను. ధరఖాస్తులు సమర్పించాల్సిన చిరునామ జిల్లా వైద్య ఆరోగ్యవైద్యాధికారి కర్నూలు కార్యాలయం లేదా, ప్రభుత్వ ప్రాంతీయ శిక్షణా కేంద్రం (స్త్రీలు) కర్నూలు నందు సమర్పించగలరు. వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నం.9959030873,9059327020.

# అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు



**ప్యాపిలి అక్టోబరు10(ప్రభాతవార్త):** అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని టిడిపి నాయకులు గొల్ల రామ్మోహన్, చిన్న సుంకయ్యలు అన్నారు. అక్రమ కేసులతో అరెస్టు చేసిన చంద్రబాబునాయుడు జైలు నుండి బయటకు రావాలని కోరుతూ మంగళవారం ప్యాపిలిలోని ఆంజనేయస్వామి ఆలయంలో టిడిపి ఆధ్వర్యంలో పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి సామ్రాట్ అయిన జగన్మోహన్‌రెడ్డి నిజాయితీ నేతగా నిలిచిన చంద్రబాబుపై అవినీతి మచ్చను వేయడం కోసమే అక్రమ కేసులతో వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. అక్రమాస్తుల కేసులో ముఖ్యమంత్రి బెయిల్‌పై ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. రానున్న ఎన్నికలలో సైకో జగన్‌రెడ్డికి ప్రజలు తమ ఓటుహక్కుతో చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెపుతారని హెచ్చరించారు. టిడిపి నాయకులు చల్లా వీరా, గండికోట పెద్ద రామాంజనేయులు, ప్రిన్సిపాల్ మధు, కొంగనపల్లి మధు, బాలారెడ్డి, హర్షవర్ధన్, రంగన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేడు బనగానపల్లె మండల సర్వసభ్య సమావేశం - ఎంపిడివో శివరామయ్య



**బనగానపల్లెరూరల్,అక్టోబర్10,ప్రభాతవార్త:** బనగానపల్లె మండల సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపిడివో కార్యాలయ ఆవరణంలో గల పొదుపు భవనంలో బుధవారం ఉదయం 10.30గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపిడివో శివరామయ్య మంగళవారం తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరుకానున్నట్లు తెలియజేశారు .కావునా ఈ సమావేశానికి అన్నిశాఖలకు సంబంధించిన మండలస్థాయి అధికారులు,ఎంపిటిసిలు,జెడ్పీటీసీలు,సర్పంచ్‌లు హాజరుకావాలని ఆయన కోరారు.కొండపేట బాలుర ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష : బనగానపల్లె పట్టణం కొండపేటలో గల స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం ఉదయం 9.30గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంపిడివో శివరామయ్య తెలిపారు.ఈ శిబిరాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభిస్తారని ఆయన తెలియజేశారు.

# పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే జగనన్న సురక్ష లక్ష్యం



**బేతంచెర్ల,అక్టోబర్10,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి అన్నారు.పట్టణంలోని 3,4,5 సచివాలయాల పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని కమిషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయా వార్డులల్లోని ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన ఔషధాలు,నివేదికలతో కూడిన కిట్లను పంపిణీ చేయడం జరిగింది.అనంతరం చలంరెడ్డి మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు.వైద్యం ఎంతో అవసరమని గుర్తించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ కోసం పనిచేసేవారిని గుర్తించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ముర్తుజా వలి,దస్తగిరి,చింతల నాగిరెడ్డి,నాగవెంకటేశ్వర్లు,మండల కన్వీనర్ తిరుమలేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

# ఓ వైపు సురక్ష శిభిరం-మరో వైపు పాఠశాల నిర్వాహణ

**వైద్య శిభిరంలో దుమ్ము, ధూళితో ఇబ్బందుల్లో రోగులు**



**జూపాడుబంగ్లా ,అక్టోబర్ 10, ప్రభాతవార్త :** జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను పాఠశాలలో నిర్వహిస్తే విద్యార్థులకు సెలవు ఇవ్వాలంటూ విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. వైద్య శిభిరాలకు పాఠశాలలను కేటాయించాలని కమిషనర్ ఆదేశించారు. శిభిరం నిర్వహించే ముందు రోజునే సంబందిత వైద్యులకు పాఠశాలను అప్పగించాలని, గదుల కొరత ఉంటే చివరికి ఇంటాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్, స్మార్టు టివి ఉన్న గదులను కూడా ఇవ్వాలని వెల్లడించారు. పాఠశాలల్లోని ఫర్నీచర్‌ను సైతం వినియోగించు కునేందుకు అవకాశాం కల్పించాలనే ఆదేశాలున్నాయి. వైద్య శిబిరం తరువాత వృధాగా పడేసిన డిస్పోజబుల్, బయో మెడికల్ వ్యర్థాలన్నింటిని వైద్య ఆరోగ్యశాఖ, స్థానిక సంస్థలు శుభ్రం చేయాలని సూచించారు. జూపాడుబంగ్లా మండలంలోని మండ్లెం -2 సచివాలయం పరిధిలోని ఎలిమెంటరీ పాఠశాలలో మంగళవారం జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిభిరం నిర్వహించారు. విద్యాశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు పాఠశాలకు సెలవు ప్రకటించాల్సి వుంది. అయితే పాఠశాలకు సెలవు ప్రకటించకుండా ఉపాధ్యాయులు పాఠశాలను నిర్వహించారు. విద్యార్థులను తరగతి గదుల్లో నుండి బయటకు పంపి, జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరానికి గదులను కేటాయించారు. ఈ గదులను డాక్టర్లకు మాత్రమే కేటాయించారు. దీంతో ఓపి, హెల్ప్ డెస్కు, కేషిట్ కౌంటర్, డాక్టర్ అటాచ్‌మెంట్, వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ కౌంటర్, సంపూర్ణ ఫోషణ కౌంటర్లను పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఓ వైపు విద్యార్థులు, మరోవైపు వైద్యపరీక్షల కోసం వచ్చిన వారితో పాఠశాల ఆవరణ కిటకిటలాడింది. దీంతో విద్యార్థులు,వైద్యపరీక్షలకు వచ్చిన వారి తొక్కిసలాటకు పాఠశాల అవరణ అంతా దుమ్ము,ధూళితో నిండుకుని పోయింది. దీంతో శిభిరానికి వచ్చిన ఆస్తామా రోగులు తీవ్ర ఇబ్బందులకు గురైయారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు చెప్పకుండా పిచ్చాపాటి కబుర్లు చెపుకుంటూ కాలక్షేపం చేయడంతో వైద్యశిబిరానికి వచ్చిన పులువురు ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ-2 శ్రీనివాసులు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాఠశాలకు సెలవు ప్రకటించాలని మౌఖిక ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అధికారుల ఆదేశాలను తుంగలోతొక్కి పాఠశాలను నిర్వహించి, రోగులను ఇబ్బందులకు గురి చేసిన హెచ్‌ఎం, ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# కప్పట్రాళ్లలో రైతులకు పండ్లమొక్కలు పంపిణీ




**దేవనకొండ,అక్టోబరు 10,ప్రభాతవార్త :** కర్నూలు మాజీ జిల్లా ఎస్పీ ఆకె రవికృష్ణ ఐపిఎస్ దత్తత గ్రామమైన కప్పట్రాళ్ల గ్రామంలోని కళ్యాణ మండపంలో సేట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు పండ్ల మొక్కలను పంపిణీ చేసినట్లు సే ట్రీస్ సంస్థ కార్పొరేట్ హెడ్ శరణ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడి,బత్తాయి, జామ,ఉసిరి,అవకాడ్,దానిమ్మ,అంజూర ,సీతాఫలం,టెంకాయ, టేకు, మహాగని మరియు ఎర్రచందనం మొదలగు పండ్ల మొక్కలను 64మంది రైతులకు 25000మొక్కలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతులు బహుళ అంతస్తుల పంట్ల తోటలు వేసి వాటి ద్వారా అధిక లాభాలు పొందడమే మా సంస్థ యొక్క లక్ష్యమని పేర్కొన్నారు. రైతులు పండ్లతోటలను ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో సాగు చేయాలన్నారు. అనంతరం గత ఏడాది నాటిన పండ్లతోటలను మరియు గ్రామంలో ఏర్పాటు చేసిన బయోగ్యాస్ యూనిట్‌ని పరిశీలించారు. వైసిపి మండల కన్వినర్ కప్పట్రాళ్ల మల్లికార్జున మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన మొక్కలను అందిస్తున్న సేట్రీస్ సంస్థ మరియు గ్రామ దత్తపుత్రుడు ఆకె రవికృష్ణ ఐపిఎస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సేట్రీస్ సంస్థ వారు 150ఎకరాలకు మొక్కలు పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. అనంతరం సేట్రీస్ సంస్థ వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ బి నారాయణ,రిసోర్స్ పర్సన్ చింతమాను రవికుమార్,ఫీల్డ్ రిసోర్స్ పర్సన్ సుధాకర్,రైతులు పాల్గొన్నారు.

# వేదావతి రిజర్వాయర్ పూర్తి చేస్తే ప్రజానీకానికి జీవనోపాధి




**ఆలూరు,అక్టోబరు 10,ప్రభాతవార్త :** సాగు,తాగునీటి కోసం వేదావతి రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేస్తే జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజానీకానికి జీవనోపాధి ఉంటుందని ఏపి రైతుసంఘం (ఏఐకెఎస్) జిల్లా అధ్యక్షులు కె వెంకటేశులు తెలిపారు. మంగళవారం ఏపి రైతుసంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రైతు పాదయాత్ర రెండోరోజు నెరణికి తాండ నుండి కరడిగుడ్డం,హులేబీడు, తుంబళబీడు,పెద్ద హోతూరులో బస చేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశులు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రాంతంలో నీటి ప్రాజెక్టులు,పరిశ్రమలు లేకపోవడంతో చదువుతున్న యువత ఉపాధి కొరకు పక్క రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణకు వెళ్తున్నారన్నారు. నియోజకవర్గంలోని ఆయా మండలాలలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలన్నారు. పాలకులు హామీలకే పరిమితమవుతున్నారన్నారు. ఆలూరు ప్రాంతానికి టమోటా జ్యూస్ కంపెనీ,జింకల పార్కు రైతులకు కళగానే మిగిలిపోయాయన్నారు. ఎన్నికలకు మాత్రమే పాలకులకు ప్రజలు గుర్తొస్తారని ఎన్నికల తర్వాత స్వంత ప్రయోజనాలకు పాటుపడే నాయకులను ప్రశ్నించి మన హక్కులను కాపాడుకుందామని కోరారు. అందులో భాగంగానే ప్రభుత్వానికి,పాలకులకు కనువిప్పు కలిగించేలా ఆలూరు తహశీల్దార్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నాలో రైతులు,యువత,విద్యార్థులు,వివిధ కార్మిక సంఘాలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ పాదయాత్రలో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరశేఖర్,సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షుడు కెపి నారాయణస్వామి,రైతుసంఘం హాలహర్వి, దేవనకొండ మండలాల కార్యద ర్శులు ధనుంజయ,సూరి, సిఐటియు నాయకులు కృష్ణ,షాకీర్,ఐద్వా మండల కార్యదర్శి షేకున్‌బీ, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు గోవర్ధన్,మైనా,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు పోతురాజు,రవి, గిరి,బసవరాజు,రైతులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు విడుదల కోరుతూ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన టిడిపినాయకులు



**నంద్యాల టెక్కె, అక్టోబరు 10, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్‌మెంటు కేసులో అరెస్టు అయి నేటికి 31 రోజులు దాటాయని ఎలాంటి అధారాలు లేకుండా అరెస్టు చేయడం సబబు కాదని మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీదేవి, జైనాబి, సగినాల చెన్నయ్య, మంజుల సుబ్బరాయుడులు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 27వ వార్డులో ఉన్న చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. 21 వార్డు కౌన్సిలర్ శ్రీదేవి, 27వ వార్డు కౌన్సిలరు జైనాబి, 29వ వార్డు ఇంచార్జీ మంజుల సుబ్బరాయుడు, 23వ వార్డు ఇంచార్జీ సగినాల తిమ్మయ్య, క్లస్టర్ ఇంచార్జీ దస్తగిరి, జయప్రకాష్‌ల అధ్వర్యంలో ఫాస్టర్‌తో ప్రత్యేక ప్రార్ధనలు చేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవస్థలను మేనేజ్ చేయడంతో బెయిల్ రావడం లేదని అన్ని మతాల దేవుళ్ల కళ్లుతెరిస్తే తప్పకుండా బెయిలు వస్తుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం



**చాగలమర్రి, అక్టోబర్10,ప్రభాతవార్త:** ప్రతి పేదవాడికి రూపాయి ఖర్చులకుండా ఆరోగ్యాన్ని అందివ్వడమే జగనన్న ఆరోగ్య సురక్ష ప్రధాన లక్ష్యమని సర్పంచ్ మౌలీబాషా, ఎంపిపిపి వీరభద్రుడు,ఎంపిటిసి లక్ష్మీదేవిలు పేర్కొన్నారు.మంగళవారం మండలంలోని చిన్నవంగలి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష వైద్యశిబిరాన్ని వారు ప్రారంభించారు.తహసీల్దార్ సుభద్రమ్మ,ఎంపిడివో మహబూబ్‌దౌలా,ఈవోఆర్డీ సుదర్శనరావుల పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు వైద్యులు రాజ్యలక్ష్మి,చంద్రశేఖర్‌రెడ్డి, కంటివైద్య సహాయకురాలు సౌజన్య,స్థానిక వైద్యులు ఇమ్రాన్,సుల్తానాలు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.మిగత రోగులను ఇతర ఆసుపత్రులకు రెఫర్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఇన్‌చార్జ్ సూపర్‌వైజర్ నషీదాబేగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్ఠికాహార స్టాల్‌ను నాయకులు, అధికారులు పరిశీలించారు.అలాగే ఇద్దరు గర్భవతులకు సామూహిక శ్రీమంతలు నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో జేసీఎస్ జిల్లా అధ్యక్షుడు షేక్ బాబులాల్,వైసీపీ మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గణేష్‌రెడ్డి,మాజీ జెడ్పీటీసీ రామగురివిరెడ్డి,ఎంఈవో న్యామతుల్లా,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,సీహెచ్‌వో రమణమ్మ,హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ, ఎంపిహెచ్‌వో వెంకటేశ్వర్లు, మనోహర్,సూపర్‌వైజర్లు రామలింగారెడ్డి, సీతారాముడు,ఉపసర్పంచ్ రవిశంకర్‌రెడ్డి,మండల సచివాలయ కన్వీనర్ల అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, మల్లేశ్వరరెడ్డి,వైద్య,ఆరోగ్య,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మిరప సాగులో తామరపురుగులను నివారించే ఉత్పత్తులను ఉపయోగించండి

**కర్నూలు మున్సిపల్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** దక్షిణాది రాష్ట్రాల్లో 50 నుంచి 80 శాతం వరకు మిరప పంట రసం పీల్చే కిటకాల్లో అతి ముఖ్యమైన గ్రూప్‌లలో తామర పురుగు (త్రిప్స్) ఒకటని ఈతామర పురుగు నివారించే ఉత్పత్తులను ఉపయోగిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని గోద్రేజ్ అగ్రోవెట్ లిమిటెడ్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సిఇఓ ఎన్‌కె రామాంజనేయులు పేర్కొన్నారు. మిరపసాగు తామరపురుగు నివారణపై మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లో మిర్చి రైతులకు త్రిప్స్ సంభావ్య ముప్పుగా కొనసాగుతుందన్నారు. త్రిప్‌పై సమర్థవంతంగా పనిచేసే ఉత్పత్తులను వాడడం ద్వారా పంటను తెగుళ్ళు మరియు కీటకాల నుంచి రక్షణ పొందవచ్చన్నారు. మిరప పంట ఉపరితలాన్ని మిరప మొక్క భాగాల నుండి కణ రసాన్ని త్రిప్స్ పీలుస్తాయన్నారు. దీని ఫలితంగా పువ్వులు ఎండిపోవడం వల్ల పంట దిగుబడి తగ్గుతుందన్నారు. రైతులు త్రిప్స్‌ను పూర్తిగా ఎదుర్కొనేందుకు సహాయపడే ఉత్పత్తిని సరిగ్గా ఉపయోగించడం చాల ప్రధానమని పేర్కొన్నారు. మిరప సాగులో మొదటి సారిగా 15-25 రోజుల మధ్య గ్రేసియా అర్మురాక్స్ ఉపయోగించినప్పుడు సమర్థవంతమైన రక్షణను అందిస్తాయన్నారు. ఇతర రసాయనాలతో పోలిస్తే త్రిప్స్, పంట తినేసే తెగుళ్ళపై గ్రేసియా నియంత్రణ అధికమన్నారు. పురుగుమందుల ఉపయోగంపై రైతులకు ఎల్లప్పుడు అవగాహన కల్పిస్తునే ఉంటామని ఆయన పేర్కొన్నారు.


## YEMMIGANUR MUNICIPALITY

**e-procurement tender notice**

Notice No.6/General Fund-2023-24/E1 (Re-Calls), dt. 10/10/2023.

| | |
|---|---|
| 1 Total No. of Work | 2nd Call 1 No<br>4th Call 1 No<br>5th Call 1 No |
| 2 Value of Work | 21.65 Lakhs |
| 3 Bid document download starting date | 11-10-2023 at 10.30 A.M |
| 4 Bid document download end date | 30-10-2023 at 3.00 P.M |
| 5 Last Date & Time for receipt of Bids | 30-10-2023 at 3.30 P.M |
| 6 Commercial Bid Opening Date | 30-10-2023 at 4.00 P.M |
| 7 Name & Address of the Concerned Officer | Commissioner,<br>Yemmiganur Municipality, Yemmiganur.<br>Ph. No.08512-255050 Fax: 08512-228050<br>Email: commissioner_ygr@yahoo.com |

The details of name of work, Tender document, Eligibility Criteria, Bid Submission & Price Bid opening date and EMD details etc., may be seen on e-procurement market place available @eprocurement.gov.in

Commissioner,
Yemmiganur Municipality

## ఆదోని పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం.807/2015/ఏ 1, **బహిరంగ వేలం నోటీసు** తేది:10/10/2023.

ఆదోని పురపాలక సంఘమునకు చెందిన మినీ స్టేడియం ప్రకన్న యస్ .బి.ఐ. బ్యాంక్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం నందు 3 షాపులు క్రొత్తగా నిర్మాణము చేయుటకు హెచ్.బి.చౌల్ ట్రీ దగ్గర ఉన్న ఖాళీ స్థలం నందు 4 షాపులు గుడ్ విల్ క్రింద క్రొత్తగా నిర్మాణము చేయుటకు మరియు నిర్మల్ టాకీస్ ప్రకన్న యన్.టి.ఆర్. విగ్రహం వెనుక సర్వే నెం.78, నందు ఉన్న ఆదోని పురపాలక సంఘమునకు చెందిన ఖాళీ స్థలం 2.47 సెంట్ల స్థలం నందు 1 నుండి 5 షాపులు గుడ్ విల్ క్రింద క్రొత్తగా నిర్మాణము చేయుటకు వాటిని బహిరంగ వేలం వేయుటకు కౌన్సిల్ వారు ఆమోదము తెలిపియున్నారు. మొత్తము 12 షాపులకు గెజిట్ నోటిఫికేషన్ నందు పొందు పరిచిన షరతులు లోబడి గుడ్ విల్ ఆక్షన్ క్రింద షాపులు లీజు ద్వారా పొందుటకు వాటికి తేది :17-10-2023 న ఉదయం:11:00 గంటలకు మునిసిపల్ కార్యాలయము నందు బహిరంగ వేలము వేయబడును వేలము నందు పాల్గొనదలచిన వారు ఈ క్రింది తెలిపిన విధముగా సోల్వేన్సీ సర్టిఫికేట్ మరియు డిపాజిట్ చెల్లించి పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది.

| వ.నెం | షాపు రూముల వివరములు | నెలసరి బాడుగ | ధరావత్తు మొత్తం రూ | హాజరు పరచవలసిన సాల్వెన్సి విలువ రూ. |
|---|---|---|---|---|
| 1 | లీజు కాలము 3 (మూడు) సంవత్సరములు | | | |
| 2 | మినీ స్టేడియం ప్రక్కన గల ఖాళీ స్థలం నందు 3 షాపు 2 రూములు గుడ్ విల్ క్రింద క్రొత్తగా నిర్మాణము చేయుటకు (సైజు 12 X 26) | రూ. 4.000/-లు | రూ. 2,00,000/-లు | రూ. 3,00,000/-లు |
| 3 | హెచ్.బి.చౌల్ ట్రీ దగ్గర్ ఆదోని పురపాలక సంఘమునకు చెందిన ఖాళీ స్థలం నందు 4 షాపులు క్రొత్తగా నిర్మాణము చేయుటకు (సైజు 14 X 15) | రూ. 4.000/-లు | రూ. 2,00,000/-లు | రూ. 3,00,000/-లు |
| 4 | నిర్మల్ టాకీస్ ప్రకన్న యన్.టి.ఆర్.విగ్రహం వెనుక సర్వే నెం .78, నందు ఉన్న ఆదోని పురపాలక సంఘమునకు చెందిన ఖాళీ స్థలం 2.47 సెంట్ల స్థలం (సైజు పొడువు 60 X 18 వెడల్పు) క్రొత్తగా నిర్మాణము చేయు 1 నుండి 5 షాపులు (5) | రూ. 5.000/-లు | రూ. 3,00,000/-లు | రూ. 3,00,000/-లు |

**శ్రీ రఘునాథరెడ్డి,** కమీషనరు, ఆదోని పురపాలక సంఘము

